# చీపురు పట్టి.. చెత్త తొలగించి..

## కొత్తగూడెం మున్సిపల్ చైర్ పర్సన్ కాపు సీతాలక్ష్మీ శ్రమదానం

### రామచంద్ర డిగ్రీ కాలేజ్ ఆవరణంలో స్వచ్ఛత హి సేవ

**శామ్, సెప్టెంబర్30(కెరటం ప్రతినిధి)**
కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాలు ప్రతిష్టాత్మకంగా చేపడుతున్న స్వచ్ఛత హి సేవ కార్యక్రమంలో భాగంగా భద్రాద్రి జిల్లా కలెక్టర్ ప్రియాంక ఆలా, కొత్తగూడెం శాసనసభ్యులు వనమా వెంకటేశ్వరరావు ఆదేశానుసారం రామవరం పాత రామచంద్ర డిగ్రీ కాలేజ్ ఆవరణంలో శ్రమదాన కార్యక్రమాన్ని కొత్తగూడెం మునిసిపల్ చైర్ పర్సన్ కాపు సీతాలక్ష్మీ ఆధ్వర్యంలో వార్డు ప్రజల సహకారంతో శ్రమదానం కార్యక్రమం నిర్వహించారు. ఈ సందర్భంగా చైర్‌పర్సన్ మాట్లాడుతూ కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాలు ప్రజలందరి భాగస్వామ్యంతో స్వచ్ఛ తెలంగాణ, స్వచ్ఛ భారత్‌గా దేశాన్ని తీర్చిదిద్దడానికి వినూత్న కార్యక్రమాలు ఎన్నో చేపట్టడం చాలా సంతోషకరమని, ఇట్టి కార్యక్రమాల ఆవశ్యకతను ప్రజలందరికీ తెలియజేయడంలో మునిసిపాలిటీ సిబ్బంది, మునిసిపల్ కౌన్సిల్ అహర్నిశలు శ్రమిస్తూ, తమవంతు పాత్ర పోషిస్తున్నారని, అయితే ప్రజల్లో ఇట్టి కార్యక్రమాల పట్ల మరింత చైతన్యం రావాలని, బాధ్యతాయుతంగా ఉండి వ్యక్తిగత శ్రద్ధ ఉండి వారి వారి పరిసర ప్రాంతాలను వారే శు భ్రపరుచుకునేంతగా మార్పు రావాలని తద్వారా ప్రభుత్వాలు అనుకున్న ఆశయాలు సాధించగలవని, స్వచ్ఛ కొత్తగూడెం స్వచ్ఛ తెలంగాణ, స్వచ్ఛ భారత్ సాధనలో మేము సైతం అంటూ ప్రతి ఒక్క పౌరులు ముందుకు రావాలని కోరారు. ఈ కార్యక్రమంలో శానిటరీ ఇన్స్పెక్టర్ అశోక్ చౌహాన్, వీరభద్ర చారి, ఐటిసి ఓడబ్ల్యూవో రెప్రెజంటేటివ్ రవి, ఆర్‌పి శిరీష, వార్డు ప్రజలు పాల్గొన్నారు.





# నాలాలో పడి మహిళా కానిస్టేబుల్ మృతి

- కెటిఆర్ పర్యటన సందర్భంగా భద్రాచలంలో బందోబస్తు
- భారీ వర్షం కారణంగా రోడ్డు దాటుతూ నాలాలో పడిపోయిన శ్రీదేవి
- స్లూయిజ్ కాలువలో శ్రీదేవి మృతదేహం లభ్యం
- నివాళ్లర్పించిన ప్రభుత్వ విప్ రేగా, ఎంపి మాలోత్ కవిత..



**శామ్, సెప్టెంబర్30(కెరటం ప్రతినిధి)**
భద్రాచలంలో బిఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్, పురపాలక ఐటీ శాఖ మంత్రి కెటిఆర్ పర్యటనలో శనివారం విషాదం నెలకొంది. నాలాలో పడి మహిళా హెడ్ కానిస్టేబుల్ మృతిచెందింది. కెటిఆర్ పర్యటన సందర్భంగా భద్రాచలం బందోబస్తు కోసం వచ్చిన కొత్తగూడెం వన్ టౌన్ పోలీస్ స్టేషన్‌లో విధులు నిర్వర్తిస్తున్న మహిళా హెడ్ కానిస్టేబుల్ శ్రీదేవి భారీ వర్షం కారణంగా రామాలయం అన్నదానసత్రం వద్ద రోడ్డు దాటుతూ ప్రమాదవశాత్తూ నాలాలో పడి చనిపోయింది. కాలువలో కొట్టుకుపోయిన కానిస్టేబుల్ శ్రీదేవి కొద్దిదూరంలోని స్లూయిజ్ కాలువలో శ్రీదేవి మృతదేహం లభ్యం అయింది. మృతదేహాన్ని అధికారులు బయటకు తీశారు. ఈ ఘట నపై పోలీసులు కేసు నమోదు చేసుకున్నారు. అటు భారీ వర్షం కారణంగా మంత్రి కెటిఆర్ భద్రా చలం పర్యటన రద్దు చేసుకున్నారు. కాగా మృతిరాలి భర్త కూడా పోలీస్ డిపార్ట్‌మెంట్ లోనే విధులు నిర్వర్తిస్తుండగా, విధుల నిమిత్తం వచ్చి ఇలా ప్రాణాలు కోల్పోవడంతో తోటి పోలీసులు కన్నీటిపర్యంతమైన ఘటన స్థానికులను కలిచివేసింది.



**నివాళ్లర్పించిన రేగా, ఎంపి మాలోత్ కవిత..**
భద్రాద్రి కొత్తగూడెం జిల్లా భద్రాచలం పట్టణంలో ప్రమాదవ శాత్తు హెడ్ కానిస్టేబుల్ శ్రీదేవి మరణించడంతో ఏరియా హాస్పిటల్‌కి వెళ్లి మృతదే హాన్ని తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వ విప్, పినపాక శాసనసభ్యులు, భద్రాద్రి కొత్తగూడెం జిల్లా బిఆర్ఎస్ పార్టీ జిల్లా అధ్యక్షులు రేగా కాంతారావు, మహ బూబాబాద్ పార్లమెంట్ సభ్య రాలు మాలోత్ కవిత సందర్శించి నివాళులర్పించారు. ఈ కార్యక్ర మంలో భద్రాచల నియోజకవర్గ బిఆర్ఎస్ పార్టీ ఎమ్మెల్యే అభ్యర్థి డాక్టర్ తెల్లం వెంకట్ రావు, మాజీ ఎమ్మెల్సీ బాలసాని లక్ష్మీనారాయణ, ప్రజా ప్రతినిధులు తదితరులు పాల్గొన్నారు.

## హెడ్‌కానిస్టేబుల్ మృతి బాధాకరం

- నిర్భయ ఆర్గనైజేషన్ ఫర్ వుమెన్ వ్యవస్థాపక అధ్యక్షురాలు మల్లెల ఉషారాణి


మల్లెల ఉషారాణి

**శామ్, సెప్టెంబర్30(కెరటం ప్రతినిధి)**
విధి నిర్వహణలో భాగంగా భద్రాచలం నందు బందోబస్తులో ఉన్న కొత్తగూడెం వన్ టౌన్ హెడ్ కానిస్టేబుల్ శ్రీదేవి మృతి చాలా బాధాకరమని నిర్భయ ఆర్గనైజేషన్ ఫర్ వుమెన్ వ్యవస్థాపక అధ్యక్షురాలు, ప్రముఖ న్యాయవాది, సంఘసేవ కురాలు మల్లెల ఉషారాణి తెలిపారు. భద్రాచలం నందు బందోబస్తులో ప్రమాదవశాత్తూ కాలువలో పడి మరణించడం పట్ల శనివారం ఒక ప్రకటనలో సంతాపం తెలిపారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ.. కొత్తగూడెంలో ఎప్పటి నుండో డ్యూటీ చేస్తూ అందరికీ సుపరిచితురాలైన శ్రీదేవి మరణము చాలా దారుణమన్నారు. ఆమె కుటుంబ సభ్యులను పోలీస్ డిపార్ట్మెంట్ అన్ని రకాలుగా ఆదుకోవాలని, వారి కుటుంబానికి మనోధైర్యాన్ని ప్రసాదించాలని నిర్భయ ఆర్గనైజేషన్ ఫర్ వుమెన్ వ్యవస్థాపక అధ్యక్షురాలు, న్యాయవాది మల్లెల ఉషారాణి కోరారు.

## మహిళ కానిస్టేబుల్ మృతి బాధాకరం

- కానిస్టేబుల్ కుటుంబానికి 50 లక్షలు ఎక్స్‌గ్రేషియా ఇవ్వాలి
- కానిస్టేబుల్ మృతికి కేటీఆర్ బాధ్యత వహించాలి
- ఓబీసీ డిక్లరేషన్ కమిటీ సభ్యులు, టీపీసీసీ సభ్యులు నాగా సీతారాములు



**శామ్, సెప్టెంబర్30(కెరటం ప్రతినిధి)**
ఐటిశాఖ మంత్రి కేటీఆర్ భద్రాద్రి జిల్లా పర్యటన నేపథ్యంలో భద్రాచలం పర్యటన సమయంలో విధి నిర్వహణ కోసం వచ్చిన కొత్తగూడెం 1టౌన్ కానిస్టేబుల్ శ్రీదేవి మరణం పట్ల ఓబీసీ డిక్లరేషన్ కమిటీ సభ్యులు, టీపీసీసీ కమిటీ సభ్యులు నాగా సీతారాములు తమ ప్రగాఢ సానుభూతి వ్యక్తం చేశారు. వర్షాకాలం వస్తే భద్రాచలం ప్రజలు, రాముడి భక్తులు పడుతున్న ఇబ్బందులు తెలిసినప్పటికీ ప్రభుత్వం సరైన చర్యలు తీసుకోక పోవడమే కానిస్టేబుల్ శ్రీదేవి మృతికి కారణమని కొందరు పోలీస్ డిపార్ట్మెంట్ వారే గుసగుసలాడుకోవడంలో నిజమెంతో అధికారులు ఆరా తీయాలని అయన డిమాండ్ చేశారు. అటు వినాయక చవితి నిమజ్జన వేడుకల వల్ల తీవ్రంగా అలసిపోయిన పోలీస్ లను మంత్రి పర్యటన పేరుతో ఇబ్బంది పెట్టారని వస్తున్న ఆరోపణల పట్ల కూడ ఆయన ఆగ్రహం వ్యక్తం చేసారు. భద్రాచలం పట్టణానికి ఉన్న ప్రధాన సమస్య డ్రైనేజి అని దాన్ని పరిష్కరించడంలో ప్రభుత్వం పూర్తిగా విఫలమైందని, భద్రాచలం పట్టణాన్ని అటు పంచాయతీ ఇటు మున్సిపాలిటీ కాకుండా ఉంచి అధికారుల చేతిలో ఉంచడం వల్లే సమస్యలకు పరిష్కారం దొరకడం లేదన్నారు. కానిస్టేబుల్ శ్రీదేవి మృతికి పూర్తి భాధ్యత ఐటీశాఖ మంత్రి కేటీఆర్, భద్రాద్రి కొత్తగూడెం జిల్లా బిఆర్ఎస్ పార్టీ అధ్యక్షులు రేగా కాంతారావు, భద్రాచలం ఎమ్మెల్యే అభ్యర్థి తెల్లం వెంకట్రావు భాధ్యత వహించాలని లేని పక్షంలో కాంగ్రెస్ పార్టీ తరపున పోరాటం చేస్తానని అన్నారు.

## మహిళ కానిస్టేబుల్ మృతి బాధాకరం

- దిశ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి వేముల భారతి



**శామ్, సెప్టెంబర్30(కెరటం ప్రతినిధి)**
ఐటిశాఖ మంత్రి కేటీఆర్ భద్రాద్రి జిల్లా పర్యటన నేపథ్యంలో భద్రాచలం పర్యటన సమయంలో విధి నిర్వహణ కోసం వచ్చిన కొత్తగూడెం 1టౌన్ కానిస్టేబుల్ శ్రీదేవి మరణం పట్ల దిశ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి వేముల భారతి తమ ప్రగాఢ సానుభూతి వ్యక్తం చేశారు. భద్రాచలం నందు బందోబస్తులో ప్రమాదవశాత్తూ కాలువలో పడి మరణించడం పట్ల శనివారం ఒక ప్రకటనలో సంతాపం తెలిపారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ.. కొత్తగూడెంలో ఎప్పటి నుండో కొత్తగూడెం వన్ టౌన్ హెడ్ కానిస్టేబుల్‌గా డ్యూటీ చేస్తూ అందరికీ సుపరిచితురాలైన శ్రీదేవి మరణం చాలా దారుణమన్నారు. ఆమె కుటుంబ సభ్యులను పోలీస్ డిపార్ట్మెంట్ అన్ని రకాలుగా ఆదుకోవాలని, వారి కుటుంబానికి మనోధైర్యాన్ని ప్రసాదించాలని దిశ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి వేముల భారతి కోరారు.

# 3న ఇండ్ల స్థలాల పంపిణీ

- ఎస్ఆర్‌టి, సింగరేణి భూనిర్వాసితులకు, రైల్వే బాధితులకు అండజేత
- కొత్తగూడెం ఎమ్మెల్యే వనమా వెంకటేశ్వరరావు
- అధికారులతో కలిసి స్థలాన్ని పరిశీలంచిన ఎమ్మెల్యే



**శామ్, సెప్టెంబర్30(కెరటం ప్రతినిధి)**

సింగరేణి ఓసి విస్తరణ వలన చుంచుపల్లి మండలంలోని సింగరేణి ప్రాంతాలైన వనమా కాలనీ, ఎస్ఆర్‌టి నగర్, మాయా బజార్, ప్రాంతాలలో నివసిస్తున్నా వారిని ఖాళీ చేయాలని సింగరేణి సంస్థ కోరడం జరిగింది. వారికి ప్రత్యమ్నయంగా కొత్తగూడెంలోని ప్రాంతాల్లో వీరికి నివాస స్థలాలను ఇవ్వాలని శాసన సభ్యులు వనమా వెంకటేశ్వర రావు ఇండ్ల స్థలాలను ఇవ్వడం జరుగుతుంది. దీనితో ఇటీవల సింగరేణి అధికారులతోను, రెవెన్యు అధికారులతో వనమా చర్చించడం జరిగింది. దీనితో ఇండ్లు కోల్పోయిన వారికి ప్రత్యామ్నాయంగా ఈ నెల 3వ తేదీన స్థలాలను ఇవ్వడం జరుగుతుంది. ఇండ్ల స్థలాలు ఇవ్వడమే కాకుండా, వీనికి గృహలక్ష్మి క్రింద ఇండ్ల నిర్మాణం చేయాలని వనమా కోరారు. అంటే కాకుండా గతంలో కొత్తగూడెంలోని రైల్వే వాళ్ళు కొంతమంది ఇండ్లను తొలగించడం జరిగింది. దీనితో వీరికి కూడా ప్రత్యామ్నాయంగా ఇండ్ల స్థలాలను ఏర్పాటు చేస్తామని హామీ ఇవ్వడం జరిగింది. ఆ హామీ ప్రకారంగా వీరికి కూడా స్థలాలను ఇవ్వడం జరుగుతుంది. ఇంకా ఇండ్లు లేని వాళ్ళు ఎవరూ ఆందోళన చెందవద్దనీ, వారికి కూడా ఇండ్ల స్థలాలు ఇస్తామని వనమా హామీ ఇచ్చారు. స్థల పరిశీలన చేసిన ఎమ్మెల్యే వనమా ఈ నెల 3వ తారీకున అనగా మంగళవారం నాడు ఇండ్ల స్థలాలు పంపిణీ చేసే స్థలాన్ని అధికారులను వెంటబెట్టుకొని పరిశీలించారు. ఎక్కడ ఇబ్బందులు కలుగకుండా, లే అవుట్ చేసి కార్యక్రమాన్ని దిగ్విజయం చేయాలని వనమా అధికారులను ఆదేశించారు. 3వ తారీఖున నిర్వాసితులకు బోజన సదుపాయం, తాగునీరు సప్లై చేయాలని అధికారులను ఆదేశించారు. ఈ కార్యక్రమంలో వనమా రాఘవేందర్, జిల్లా జడ్పీ వైస్ చైర్మన్ కంచర్ల చంద్రశేఖర రావు, మున్సిపల్ చైర్ పర్సన్ కాపు సీతాలక్ష్మి, చుంచుపల్లి ఎంపీపీ బాదావత్ శాంతి, కౌన్సిలర్ పరమేష్ యాదవ్, ధర్మరాజు, అంబుల వేణు, కోఆప్షన్ సభ్యులు దూడల బుచ్చయ్య, సర్పంచ్ రాందాస్, నవీన్, బిఆర్ఎస్ నాయకులు కాసుల వెంకట్, ఎం.ఏ రజాక్, టీబీజీకేస్ నాయకులు ఎం.డి రజాక్, మండల అధ్యక్షులు ఉమర్, టిఆర్ఎస్‌వి జిల్లా అధ్యక్షులు అనుదీప్, కె.కె శ్రీను, పోస్ట్ ఆఫీస్ వాసు,ప్రసాద్, బాచి, యాకయ్య, నిమ్మల సాగర్, తొగర రాజశేఖర్, చిరంజీవి, అశోక్, మున్నా, రాజు గౌడ్, రామన్, భవాని, కర్రీ అపర్ణ మరియు సింగరేణి ఎస్టేట్ అధికారులు, రెవెన్యూ అధికారులు, అధిక సంఖ్యలో లబ్ధిదారులు పాల్గొన్నారు.








## అన్నదాన కార్యక్రమంలో పాల్గొన్న ఏరియా జీఎం

**శామ్, సెప్టెంబర్30(కెరటం ప్రతినిధి)**

భద్రాద్రి కొత్తగూడెం జిల్లా చుంచుపల్లి మండలం రుద్రంపూర్, పంచాయతీ పరిధిలోని, నాల ఏరియా, గణపతి నవరాత్రులు ముగింపు సందర్భంగా వినాయక మండపాల వద్ద అన్నదాన కార్యక్రమానికి కొత్తగూడెం ఏరియా జనరల్ మేనేజర్ శాలెం రాజు, ఎస్.ఓ.టు. జి.ఎం. కోటిరెడ్డి, కొత్తగూడెం ఏరియా టీబీజీకేఎస్ వైస్ ప్రెసిడెంట్ ఎం.డి రజాక్ ముఖ్యఅతిథిగా విచ్చేసి అన్నదాన కార్యక్రమాన్ని ప్రారంభించారు. ఈ కార్యక్రమంలో సర్పంచ్ గుమ్మడి సాగర్, నిమ్మల రాజేశ్వరరావు, మోహన్ రెడ్డి, మైస రాజేష్, గోపి కుమార్, గౌస్, నిమ్మల సాగర్, ఆముదా అనిల్, మున్ను, కమిటీ సభ్యులు అశోక్, లక్ష్మణ్, శ్రీనివాస్, గౌతమ్, అనిల్, వాసు, లక్ష్మణ్, రాజయ్య, మోహన్, జునేత్, దినేష్, మల్లికార్జున్, సుమంత్, హనుమంతు, ప్రసాద్, వెంకన్న, హరీష్, వంశీ, శేఖర్ నాలేరియా పెద్దలు, వార్డు ప్రజలు మహిళలు అధిక సంఖ్యలో పాల్గొన్నారు.



## కోటేశ్వరరావును సన్మానించిన ఎండి.రజాక్

**శామ్, సెప్టెంబర్30(కెరటం ప్రతినిధి)**

సింగరేణి కొత్తగూడెం ఏరియాలోని ఏరియా వర్క్ షాప్ నందు వాలంటరీ రిటైర్మెంట్ అయినా బాసాని కోటేశ్వరరావు, టెండల్‌గా వర్క్‌షాప్ నందు సర్వీస్ పూర్తి చేసి రిటైర్మెంట్ తీసుకున్న సందర్భంగా వర్క్‌షాప్ హెచ్.ఓ.డి, టి. శ్రీకాంత్ ఆధ్వర్యంలో జరిగిన సన్మాన మహోత్సవ కార్యక్రమానికి కొత్తగూడెం ఏరియా వైస్ ప్రెసిడెంట్ ఎం.డి రజాక్ పాల్గొన్నారు. ఈ కార్యక్రమంలో వర్క్ షాప్ ఇంజనీర్స్, బోడ.శంకర్, టి.అనిల్, ఏ.ఉపేందర్ బాబు, ఫిట్ కార్యదర్శి యం.డి.సత్తార్ పాషా, సెంట్రల్ కమిటీ పొదిలి శ్రీనివాస రావు, ఏఐటియుసి మధు కృష్ణ, ఐఎన్టి యుసి సంఘవీర ఐమన్స్, బి.ఎం.ఎస్ కాసర్ల మోహన్, సూప ర్వైజర్స్, రమేష్ బాబు, నాగమోహన్, మనోజ్, యాకుబుద్ధిన్, సూపర్డెంట్ రాజ్ కుమార్, వై.ఈశ్వ రరావు, బాబుదీన్, బి.గోపాల్, శ్రీకాంత్ శర్మ, ప్రవీణ్ కుమార్, గిరిబాబు, ఉద్యోగులు, డి.ఎల్.ఆర్ ఉద్యోగులు, ఆల్ ట్రేడ్ అప్రెంటిస్‌లు పాల్గొని విజయవంతం చేశారు.



## భారత్‌లో ఉత్తమ పబ్లిక్ బైక్ షేరింగ్
# కంపెనీగా 'స్మార్ట్‌బైక్' గుర్తింపు

**హైదరాబాద్, సెప్టెంబర్30(కెరటం ప్రతినిధి)**

భారత్‌లో ఉత్తమ పబ్లిక్ బైక్ షేరింగ్ కంపెనీగా 'స్మార్ట్‌బైక్' కు గుర్తింపు లభించింది. చండీగఢ్ పబ్లిక్ బైక్ షేరింగ్ సిస్టమ్‌ను అమలు చేసి, నిర్వహిస్తున్న భారతదేశంలో అతిపెద్ద పబ్లిక్ బైక్ షేరింగ్ (పీబీఎస్) కంపెనీ. హైదరాబాద్ ఆధారిత స్మార్ట్‌బైక్ ఇది. ఇటీవల ఇండోర్‌లోని స్మార్ట్ సిటీస్ కాన్క్లేవ్, ఎక్స్‌పో నిర్వహించారు. ఈ ఈవెంట్ లో మొబిలిటీ కేటగిరీ కింద గృహనిర్మాణ మంత్రిత్వ శాఖ ఈ అవార్డును ప్రకటించింది. ఈ అవార్డును రాష్ట్రపతి ద్రౌపది ముర్ము అందజేశారు. పబ్లిక్ బైక్ షేరింగ్‌తో భారత్‌లోని వంద బేసి స్మార్ట్ సిటీలలో చండీగఢ్ పబ్లిక్ బైక్ షేరింగ్ సిస్టమ్ గౌరవనీయ గుర్తింపు పొందింది. పౌరుల జీవన నాణ్యతను పెంపొందించడానికి స్మార్ట్ సిటీస్ మిషన్ కింద చేసిన ఆదర్శప్రాయమైన పనిని గుర్తించి, గృహనిర్మాణ, పట్టణ వ్యవహారాల మంత్రిత్వ శాఖ ఏటా ఇండియా స్మార్ట్ సిటీస్ అవార్డ్ కాంటెస్ట్ (ఐఎస్ఏసీ) నిర్వహిస్తుంది.

# ఒక్క అవకాశం ఇవ్వండి

## బీఎస్పీ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి కామేష్

**శామ్, సెప్టెంబర్30(కెరటం ప్రతినిధి)**

పరాయి వలస పాలనకు వ్యతిరేకంగా తెలంగాణ రాష్ట్రం ఏర్పడిందని అదేవిధంగా కొత్తగూడెంలో సైతం పరాయి నాయకులను పక్కకు పెట్టి ఒక్క అవకాశం ఇవ్వాలని బీఎస్పీ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి యెర్రా కామేష్ విజ్ఞప్తి చేశారు.శనివారం చుంచుపల్లి మండలంలోని రామాంజనేయ కాలనీలో అశేషజనవాహిని మధ్య పర్యటించారు.కామేష్ రాకను స్వాగతిస్తూ ప్రజలు పెద్ద ఎత్తున ఎదురేగి ఘన స్వాగతం పలుకుతూ మేలతాళాలతో, మంగళహారతులు ఇచ్చి తోడుకొని పోయారు.ఈ సందర్భంగా కామేష్ మాట్లాడుతూ ఇక్కడి గాలిని పీల్చిన వాడిగా,ఇక్కడి నేల మీద నడయాడిన వ్యక్తిగా,ఇక్కడి నీరు తాగిన కృతజ్ఞతా భావంతో ప్రజా జీవితంలోకి అడుగుపెట్టినట్లు తెలిపారు.నియోజకవర్గ నైసర్గిక స్వరూపాన్ని అణువణువునా తెలుసుకున్న వ్యక్తిగా భవిష్యత్ తరాలకు బంగారు బాట వేయాలని దృఢ సంకల్పంతో ప్రజల ముందుకు వచ్చానని అన్నారు





ఇక్కడి ప్రజలపై అశేష నమ్మకంతో ముందుకు సాగుతున్నట్లు వివరించారు.నియోజకవర్గంలో ఎక్కడ ఏ చిన్న తప్పిదం జరిగినా,ఏ సమస్య ఎదురైనా అక్కడ ప్రత్యక్షమై ఆ సమస్య పరిష్కారం అయ్యేంతవరకు నిరంతరం పోరాటం చేస్తున్నానని తెలిపారు.అధికార పార్టీ నాయకుల ఆగడాలు రోజురోజుకు ఎక్కువవుతున్నాయని ఆగ్రహం వ్యక్తం చేశారు.అధికారం ఉందని అహంభావంతో, ఇష్టారాజ్యంగా దోపిడీలు కబ్జాలు సెటిల్మెంట్లు చేసుకుంటూ పోతున్నారని ఆరోపించారు. వాటన్నిటిపై నిరంతరం పోరాటం చేస్తూ న్యాయం వైపు నిల్చున్నానని అన్నారు అధికారం, అంగబలం, ఆర్థిక బలంతో విర్రవీగే వారికి ప్రజా బలంతో ముందుకొచ్చిన తనను గెలిపించుకోవాలని విజ్ఞప్తి చేశారు.ఎవరో వస్తారని ఏదో చేస్తారని ఆశగా ఎదురు చూడాల్సిన దౌర్భాగ్యం ఇకపై కొత్తగూడెం నియోజకవర్గ ప్రజలకు ఉండదని ధీమా వ్యక్తం చేశారు.ప్రజలకు హక్కుగా రావలసిన ప్రతి సౌకర్యాన్ని మౌలిక వసతులను కల్పించేందుకు తాను సిద్ధంగా ఉన్నట్లు చెప్పారు.భవిష్యత్ తరాల కోసం విలువైన ఓటును ఆయుధంగా మల్చుకొని బీఎస్పీని గెలిపించాలని సూచించారు. ఈ కార్యక్రమంలో చుంచూపల్లి మండల అధ్యక్షుడు సోమిడి రాజేష్, ఎమ్.డి.మక్బుల్, మణి, ఉస్మాన్, జగదీష్, రజియా తదితరులు పాల్గొన్నారు.




# 'వస్తున్నా మీకోసం రేగన్న ప్రగతి'

## పాటల సీడి ఆవిష్కరించిన ప్రభుత్వ విప్ రేగా కాంతారావు

**శామ్, సెప్టెంబర్30(కెరటం ప్రతినిధి)**

భద్రాద్రి కొత్తగూడెం జిల్లా మణుగూరు మండలంలోని ఎమ్మెల్యే క్యాంపు కార్యాలయంలో తెలంగాణ ప్రభుత్వ విప్, పినపాక శాసనసభ్యులు, భద్రాద్రి కొత్తగూడెం జిల్లా బిఆర్ఎస్ పార్టీ జిల్లా అధ్యక్షులు రేగా కాంతారావు "వస్తున్నా మీ కోసం రేగన్న ప్రగతి" పాటల సీడీ శనివారం లాంఛనంగా ఆవిష్కరించారు. త్వరలో జరిగే సార్వత్రిక ఎన్నికల నిమిత్తం ప్రచారం కోసం రూపొందించిన పాటల సీడిని ఆవిష్కరించి ఆ పాటలను ప్రజాప్రతినిధులు, పార్టీ ముఖ్య నాయకులతో కలిసి విన్నారు. ఎన్నికల ప్రచారంలో ఈ పాటలతో నియోజకవర్గంలో ముమ్మరంగా ప్రచారం చేయనున్నారు. ఈ కార్యక్రమంలో నాయకులు, ప్రజాప్రతినిధులు, కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.




# బదిలీ వర్కర్లకు తీపి కబురు

- 2266 మందిని జనరల్ మజ్దూర్లుగా క్రమబద్ధీకరణ
- 2017 నుంచి ఇప్పటి వరకు 13,981 మంది రెగ్యులరైజేషన్
- చైర్మన్ ఆదేశం మేరకు ఉత్తర్వులు జారీ చేసిన డైరెక్టర్(పర్సనల్, ఫైనాన్స్) ఎన్.బలరామ్



**శామ్, సెప్టెంబర్30(కెరటం ప్రతినిధి)**

సింగరేణి సంస్థలో బదిలీ వర్కర్లుగా పనిచేస్తున్న 2266 మందికి సంస్థ తీపి కబురు అందించింది. ఏడాదిలో భూ గర్భ గనుల్లో కనీసం 190 రోజులు పనిచేసిన వారికి, ఉపరితల గనులు, విభాగాల్లో కనీసం 240 రోజులు పనిచేసి బదిలీ వర్కర్లను జనరల్ మజ్దూర్లుగా గుర్తిస్తూ యాజమాన్యం ఉత్తర్వులు జారీ చేసింది. ఈ మేరకు శనివారం సంస్థ చైర్మన్, ఎండీ ఎన్.శ్రీధర్ ఆదేశాల మేరకు డైరెక్టర్(పర్సనల్, ఫైనాన్స్) ఎన్.బలరామ్ ఉత్తర్వులు జారీ చేశారు. ఈ ఏడాది సెప్టెంబరు 1 తేదీ నుంచి వీరందరినీ జనరల్ మజ్దూర్లుగా గుర్తిస్తున్నట్లు ఆదేశాలిచ్చారు. దీనిపై సర్వత్రా హర్షం వ్యక్తం అవుతోంది. గతంలో బదిలీ వర్కర్లుగా ఉద్యోగంలో చేరిన కార్మికులు జనరల్ మజ్దూర్లుగా గుర్తింపు రావడానికి కనీస మస్టర్లు ఉన్నప్పటికీ ఏళ్ల తరబడి నిరీక్షించాల్సి వచ్చేది. కాగా, రాష్ట్ర ముఖ్యమంత్రి కె.చంద్రశేఖరరావు కార్మికులకు ఇచ్చిన హామీ మేరకు 2017 నుంచి ఎప్పటికప్పుడు జనరల్ మజ్దూర్లుగా క్రమబద్ధీకరిస్తూ వస్తోంది. తొలిసారిగా 2017 అక్టోబరులో ఒకే దఫా 2718 మంది బదిలీ వర్కర్లను జనరల్ మజ్దూర్లుగా గుర్తించింది. అనంతరం ప్రతీ ఏడాది కనీస మస్టర్లు పూర్తి చేసిన వారందరినీ జనరల్ మజ్దూర్లుగా గుర్తిస్తూ రెగ్యులరైజ్ చేస్తోంది. కాగా, డిసెంబరు 31, 2022కు ముందు సంస్థలో బదిలీ వర్కర్లుగా చేరిన వారిలో కనీసం 190/240మస్టర్ల అర్హత కలిగిన వారందరికీ ఇప్పుడు జనరల్ మజ్దూర్లుగా క్రమబద్ధీకరించింది. దీంతో 2017నుంచి ఇప్పటి వరకు జనరల్ మజ్దూర్లుగా రెగ్యులరైజ్ అయిన వారి సంఖ్య 13, 981కి చేరింది. సింగరేణిలో కారుణ్య, డిపెండెంట్ ప్రక్రియలో ఉద్యోగంలో చేరిన ప్రతీ ఒక్కరినీ తొలుత బదిలీ వర్కర్లుగా సంస్థ నియమిస్తుంది. ఏడాది కాలం పనిచేసిన అనంతరం కనీస హాజర్లు ఉన్న వారిని మాత్రమే జనరల్ మజ్దూర్లుగా గుర్తిస్తుంది. నాటి నుంచి మాత్రమే వారు పూర్తి స్థాయి కంపెనీ ఉద్యోగులుగా గుర్తించబడతారు. దీనిద్వారా పదోన్నతులు పొందడానికి వీలు కలుగుతుంది. కారుణ్య నియామక ప్రక్రియలో సింగరేణి లో చేరిన దాదాపు 16 వేల మంది వారసులలో ఎక్కువ మంది మంచి విద్యార్హతలు కలిగి ఉన్నారు. ఇటువంటి వారు జనరల్ మజ్దూర్లుగా గుర్తింపు పొందటం వల్ల కంపెనీ తరచూ నిర్వహించే ఇంటర్నల్ పరీక్షల్లో తమ విద్యార్హతలకు తగిన ఉద్యోగాలను పొందే సదవకాశం ఏర్పడుతుంది.

### క్రమశిక్షణతో పనిచేసే వారికే మంచి గుర్తింపు...

**డైరెక్టర్ (పర్సనల్, ఫైనాన్స్) ఎన్.బలరామ్**

ఒకే సారిగా 2266 మంది బదిలీ వర్కర్లను జనరల్ మజ్దూర్లుగా క్రమబద్ధీకరించిన అనంతరం డైరెక్టర్(పర్సనల్, ఫైనాన్స్) ఎన్.బలరామ్ ఒక ప్రకటన చేస్తూ.. సింగరేణిలో ఉద్యోగం రావడం ఒక వరంగా భావించాలని, ఆ విధంగా క్రమశిక్షణతో విధులకు హాజరవుతూ కనీస మస్టర్లు సాధించిన అందరినీ జనరల్ మజ్దూర్లుగా గుర్తించడం జరిగిందని, వారందరికీ అభినందనలు తెలుపుతున్నట్లు పేర్కొన్నారు. సింగరేణి లో బాగా పనిచేసే వారికి ఎప్పుడూ మంచి గుర్తింపు ఉంటుందన్నారు. గతంలో జనరల్ మజ్దూర్లుగా ఎంపికైన అనేక మంది మరింత శ్రద్ధగా పనిచేస్తూ కంపెనీ నిర్వహించిన ఇంటర్నల్ పరీక్షల్లో పాల్గొని పదోన్నతులు సాధించారని తెలిపారు. కనుక ప్రతీ ఒక్కరూ విధుల పట్ల అంకిత భావంతో పనిచేయాలని, సంస్థ ఉన్నతితో పాటు మంచి లాభాలు, ఇన్సెంటివ్లు అందుకోవాలని పిలుపునిచ్చారు. మొత్తం 2266 మంది జనరల్ మజ్దూర్లుగా గుర్తింపబడగా.. వీరిలో శ్రీరాంపూర్ ఏరియా లో 677 మంది, ఆర్జీ-1 ఏరియా నుంచి 522 మంది, ఆర్జీ-3, అడ్రియాల ప్రాజెక్టు నుంచి 323, భూపాల పల్లి నుంచి 274 మంది, మందమర్రి నుంచి 261 మంది, మణుగూరు నుంచి 79 మంది, రామగుండం -2 నుంచి 51 మంది, బెల్లంపల్లి ఏరియా నుంచి 32 మంది, ఇల్లందు, కార్పొరేట్ నుంచి 19 మంది చొప్పున ఎంపిక కాగా.. కొత్తగూడెం నుంచి 9 మంది రెగ్యులరైజ్ అయ్యారు.

### 115% ఉత్పత్తి లక్ష్యం సాధించిన

# కొత్తగూడెం ఏరియా

## కొత్తగూడెం ఏరియా జిఎం ఎం.షాలేం రాజు

**శామ్, సెప్టెంబర్30(కెరటం ప్రతినిధి)**

కొత్తగూడెం ఏరియా 2023-2024 ఆర్థిక సంవత్సరం సెప్టెంబర్ నెలకు కొత్తగూడెం ఏరియాకు నిర్దేశించబడిన 9.39లక్షల టన్నుల ఉత్పత్తి లక్ష్యానికి గాను 10.83లక్షల టన్నులు ఉత్పత్తి చేసి 115% ఉత్పత్తి లక్ష్యాన్ని సాధించడం జరిగినది అని, అదే విధముగా 2023-24 ఆర్థిక సంవత్సరం ఏప్రిల్ నుండి సెప్టెంబర్ వరకు 59.31 లక్షల టన్నులకు గాను 67.61 లక్షల టన్నులు ఉత్పత్తి చేసి 114 శాతం ఉత్పత్తి లక్ష్యం సాదించమని, రోడ్డు మరియు రైల్ ద్వారా 12.45 లక్షల టన్నుల బొగ్గు రవాణా జరిగినది అదే విధముగా 2023-24 ఆర్థిక సంవత్సరం ఏప్రిల్ నుండి సెప్టెంబర్ వరకు 77.06 లక్షల టన్నుల బొగ్గు రవాణా జరిగినది అని కొత్తగూడెం ఏరియా జిఎం ఎం. షాలేం రాజు పత్రిక ప్రకటనలో భాగంగా తెలియజేసారు.

కొత్తగూడెం ఏరియా ఇప్పటి వరకు 526 వారసులకు కారుణ్య నియామకాల క్రింద ఉద్యోగ అవకాశాలు కల్పించటం జరిగినధి మరియు 58 మంధికి ఉద్యోగం బదులు ఏక మొత్తం చెల్లించటం జరిగినది. ఒకరికి నెలవారి బృతి మంజూరు చేయటం జరిగినది. ప్రియతమ ముఖ్య మంత్రి ఆదేశానుసారం 10 లక్షల వరకు ఇంటి రుణం పై వడ్డీ ని కొత్తగూడెం ఏరియా 373 దరఖాస్తులకు గాను 352 మంది మంజూరు పత్రాలు అందచేశామని, మిగిలిన 21 సరైన పత్రాలు సమర్పించినచో మంజూరు పత్రాలు అందచేస్తామని తెలిపారు. అదే విధముగా10 లక్షల వరకు ఇంటి రుణం పై వడ్డీ కొరకు మంజూరు పత్రాలు తీసుకొన్న వారు 2022-23 ఆర్థిక సంవత్సరానికి గాను మే నెల నుండి సెప్టెంబర్ నెలలో చెల్లించు వారితో కలుపుకొని 288 మందికి ఇవ్వడం జరిగింది. మిగిలిన వారికి సరైన పత్రాలు సమర్పించినచో సెప్టెంబర్ నెలలో ఇవ్వటం జరుగుతుంది అని తెలియచేశారు.

ఈ కార్యక్రమంలో జిఎం ఎం. షాలెం రాజుతో పాటు ఎస్ఓటు జిఎం జి.వి. కోటి రెడ్డి, ఏజిఎం (ఈ అండ్ ఎం) దుర్గా ప్రసాద్, ఏజిఎం (సివిల్) సిహెచ్.రామకృష్ణ, ఏజిఎం (ఫైనాన్స్) కే. హేన సుమలత, ఏజెంట్ పివికే.5ఇంక్లైన్ బి.రవీందర్, పర్సనల్ మేనేజర్ బి.శివ కేశవరావు, డిజిఎం (ఐఈడి) ఎన్.యోహాన్, సీనియర్ ఎస్టేట్ ఆఫీసర్ బి. తౌర్య సింగరేణి సేవ సమితి కొ- ఆర్డినేటర్ సాగర్ మరియు పర్సనల్ డిపార్ట్మెంట్ సిబ్బంధి పాల్గొన్నారు.

# ఆలోచన అదిరేలా.. ప్రకృతి మురిసేలా..

- 'గ్రీన్ మోటార్ వెహికిల్ గార్డెన్'తో 8ఏండ్లుగా విస్తృత ప్రచారం
- కదిలే ప్రతి వాహనంపై మొక్క ఉండేలా వినూత్న కార్యాచరణ
- మొక్కల రాజశేఖర్ సేవలు అభినందనీయం
- టిజిఓస్ జిల్లా అధ్యక్షులు, ఎంవిఐ సంగం వెంకట పుల్లయ్య




**శామ్, సెప్టెంబర్30(కెరటం ప్రతినిధి)**

మొక్కల రాజశేఖర్ వినూత్న ఆలోచన అదిరేలా.. ప్రకృతి సైతం మురిసేలా ఉంది. నేలపైనే కాదు కదిలే ప్రతి మోటారు వాహనంపై కూడా మొక్కలు ఉండాలన్న వినూత్న ఆలోచనతో 'గ్రీన్ మోటార్ వెహికిల్ గార్డెన్'కు తెర తీశారు. గత 8 సంవత్సరముల నుండి తన బైక్ పై ఒక ప్లాంట్ మరియు గ్లోబ్, సబ్బులి అమర్చి, మొక్కలు గింజలు, కాటన్ బ్యాగ్స్‌ను ప్రజలకు పర్యా వరణ స్ఫూర్తిని కల్గించుటకు ఉచితంగా ఇస్తూ అందరిచేతా ప్రశంసలు అందుకుంటున్నారు మొక్కల రాజశేఖర్. ఈ ఏడాది మరో సరికొత్త ఆలోచనతో తన వాహనం పైనే కాదు కదిలే ప్రతి వాహనంపై కూడా మొక్కలు ఉండాలన్న సంకల్పంతో తనవంతుగా మోటారు వాహనదారులకు ఉచితంగా మొక్కలు అందజేస్తూ వాహనాలకు అమర్చేలా అవగాహన కల్పిస్తున్నారు. సింగరేణి సెంట్రల్ వర్క్ షాప్‌లో టెక్నీషియన్‌గా విధులు నిర్వహిస్తూ డ్యూటీ తర్వాత ప్రతీ రోజు కనీసం 2 గంటలు ప్రకృతి సేవలు, ప్రచారాలకు చేస్తూ, పర్యావరణం ను రక్షించటానికి ప్రజలలో పర్యావరణ స్ఫూర్తిని కల్పించటానికి ఎన్నో వినూత్న ఆలోచనలతో వివిధ కార్యక్రమాలు చేస్తున్నారు.



**మొక్కల రాజశేఖర్ సేవలు అభినందనీయం**

మోటారు వాహనాలకు పచ్చని మొక్కలు అమర్చుతున్న మొక్కల రాజశేఖర్ సేవలు అభినందనీయమని టిజిఓస్ భద్రాద్రి కొత్తగూడెం జిల్లా అధ్యక్షులు, ఎంవిఐ సంగం వెంకట పుల్లయ్య కొనియాడారు. ప్రపంచ పర్యావరణ పరిరక్షణకు వినూత్న స్వచ్ఛంద ప్రకృతి సేవా, ప్రచారాలు చేస్తూ గత 8 సంవత్సరముల నుండి తన బైక్ పై ఒక ప్లాంట్, గ్లోబ్, సబ్బులి అమర్చి, మొక్కలు గింజలు, కాటన్ బ్యాగ్స్‌ను ప్రజలకు పర్యావరణ స్ఫూర్తిని కల్గించుటకు ఉచితంగా ఇస్తూ పర్యావరణ హితానికి పాటుపడుతున్న మొక్కల రాజశేఖర్ సేవలు ప్రశంసనీయమన్నారు. 'గ్రీన్ మోటార్ వెహికిల్ గార్డెన్" అను నినాదంతో వాహనాల నుండి వచ్చే కాలుష్యాన్ని, వేడిని నివారించుటకు, వాహనదారులకు ఆహ్లాదకరమైన వాతవరణం కల్గించాలని ప్రతీ మోటర్ వాహనాలకు కనీసం ఒక మొక్కను స్థిరంగా అనుకూలంగా అమర్చు కావాలని చెపుతూ, భద్రాద్రి కొత్తగూడెంలో వివిధ మోటర్ వాహనములకు మొక్కలు అమర్చుతూ వాహనదారులకు మొక్కలు ఉచితంగా ఇస్తున్న మొక్కల రాజశేఖర్ విశేష సేవలు అభినందనీయమన్నారు. ఈ కార్యక్రమంలో,డాక్టర్ బత్తుల.కిష్టయ్య, డాక్టర్ నరసింహా కుమార్ రిటైర్డ్ ప్రిన్సిపాల్, షేక్.రహీముద్దిన్, పూసపాటి. సాయి కృష్ణ, అడ్వకేట్ అరకల.కరుణాకర్, వెంకట్ డిగ్రీ కాలేజ్ లెక్చరర్, బత్తుల.విజయ లక్ష్మి, గుత్తుల. శ్రీనివాస్, యంగ్ ఇండియన్ జె బి.బాలు, ఇంగ్లీష్ మీడియా బాలు, హుస్సేన్ ఆటో డ్రైవర్ పాల్గొన్నారు.





## ఎల్ఈడి స్ట్రీట్ లైట్ పంపిణీ

**శామ్, సెప్టెంబర్30(కెరటం ప్రతినిధి)**

కొత్తగూడెం ఏరియాలోని చుట్టుపక్కల గ్రామాలకు కార్పొరేట్ సామాజిక బాధ్యతతో జీకేఓసి, పీవీకే.5 ఇంక్లైన్, వీకే.7ఇంక్లైన్ మైన్ చుట్టుపక్కల గ్రామాలకు డైరెక్టర్ (పి అండ్ పి) శ్రీ జి.వెంకటేశ్వర రెడ్డి ఎల్ఈడి స్ట్రీట్ లైట్ పంపిణీ చేయడం జరిగినది. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ సింగరేణి సంస్థ అందిస్తున్న ఎల్ఈడి స్ట్రీట్ లైట్‌లను తీసుకొని ఎక్కడ వాటి అవసరత ఉన్న ప్రదేశాలలో అమర్చుకొని వాడుకోవాల్సిందిగా తెలియజేశారు. రాబోవు రోజులలో కూడా ఇలాంటి కార్యక్రమాలను సింగరేణి సంస్థ అందించడంలో ముందుంటుందని తెలి పారు. ఈ కార్యక్రమం కొత్తగూడెం ఏరియా జనరల్ మేనేజర్ ఎం షాలెం రాజు ఆధ్వర్యంలో నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ఎస్ఓటు జిఎం జీ.వి. కోటిరెడ్డి, ఏజీఎం (ఈ అండ్ ఎం) దుర్గాప్రసాద్, ఏజీఎం (ఫైనాన్స్) కే. హన సుమలత, పివికే.5 ఇంక్లైన్ ఏజెంట్ బి.రవీందర్, పర్సనల్ మేనేజర్ బి.శివ కేశవరావు, ఎన్విరాన్మెంట్ మేనేజర్ టి.సత్యనారాయణ, ఇన్చార్జి పర్చేస్ డిపార్ట్మెంట్ బి మాధవ్, ఇతర కొత్తగూడెం ఏరియా జిఎం కార్యాల యంలోని అధికారులు, సిబ్బంది, కొత్తగూడెం మున్సిపల్ చైర్ పర్సన్ కాపు సీతాలక్ష్మి, కాపు కృష్ణ, యూనియన్ ప్రతినిధులు కొత్తగూడెం ఏరియా టీబీజీకేఎస్ వైస్ ప్రెసిడెంట్ ఎండి. రజాక్, ఏఐటీయూసీ అసిస్టెంట్ బ్రాంచ్ సెక్రటరీ జై గట్టయ్య, ఐఎన్టీయూసీ బ్రాంచ్ సెక్రెటరీ ఎం.అశోక్, బిఎంఎస్ ఆర్గనైజింగ్ సెక్రటరీ కె.శ్రీనివాస్, కొత్తగూడెం చుట్టుపక్కల గ్రామాల అయినా అంబేద్కర్, సీతంపేట, పెనుబల్లి, తిప్పనపల్లి, సీతాయ్యగూడెం, రుద్రంపూర్, గౌతమ్ పూర్, టు ఇంక్లైన్, ప్రశాంత్ నగర్ సర్పంచ్‌లు పాల్గొన్నారు.

## మహిళ కానిస్టేబుల్ మృతి బాధాకరం

- చుంచుపల్లి ఎంపిపి బాదావత్ శాంతి



**శామ్, సెప్టెంబర్30(కెరటం ప్రతినిధి)**

ఐటిశాఖ మంత్రి కేటీఆర్ భద్రాద్రి జిల్లా పర్యటన నేపథ్యంలో భద్రాచలం పర్యటన సమయంలో విధి నిర్వహణ కోసం వచ్చిన కొత్తగూడెం 1టౌన్ కానిస్టేబుల్ శ్రీదేవి మరణం పట్ల చుంచుపల్లి ఎంపిపి బాదావత్ శాంతి తమ ప్రగాఢ సానుభూతి వ్యక్తం చేశారు. భద్రాచలం నందు బందోబస్తులో ప్రమాదవశాత్తూ కాలువలో పడి మరణిం చడం పట్ల శనివారం ఒక ప్రకటనలో సంతాపం తెలిపారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ.. కొత్తగూడెంలో ఎప్పటి నుండో కొత్తగూడెం వన్ టౌన్ హెడ్ కానిస్టేబుల్‌గా డ్యూటీ చేస్తూ అందరికీ సుపరిచితురాలైన శ్రీదేవి మరణం చాలా దారుణమన్నారు. ఆమె కుటుంబ సభ్యులను పోలీస్ డిపార్ట్మెంట్ అన్ని రకాలుగా ఆదుకోవాలని, వారి కుటుంబానికి మనోధైర్యాన్ని ప్రసాదించాలని చుంచుపల్లి ఎంపిపి బాదావత్ శాంతి కోరారు.

# ఆచార్య డాక్టర్ మద్దెలకు డాక్టర్ అక్కినేని స్ఫూర్తి పురస్కారం

**శామ్, సెప్టెంబర్30(కెరటం ప్రతినిధి)**

మంచి మనిషిగా మానవతావాదిగా అభ్యుదయ వాదిగా నిరంతర సేవా తత్పరుడిగా కవిగా రచయితగా గాయకుడిగా కళలను ప్రోత్సహించే పోషకుడిగా సమాజంలోని పేదవారిని బడుగు బలహీన వర్గాలను అన్నార్తులను అభాగ్యులను అవసరత ఉన్న వారిని ఆదుకోవడంలో ముందు వరుసలో ఉండి ప్రార్థించే పెదవుల కన్నా సాయం చేసే చేతులు మిన్న అన్న మదర్ తెరిసా సూక్తిని సొంత లాభం కొంత మానుకు పొరుగు వానికి తోడ్పడ ఓయ్ అన్న గురజాడ గారి సూక్తిని నేను సైతం ప్రపంచాగ్నికి సమిధనొక్కటి ఆహుతిచ్చాను అన్న మహాకవి శ్రీశ్రీ సూక్తిని తన జీవితంలో అన్వయించుకుని ప్రతి ఒక్కరికి స్ఫూర్తిదాయకుడిగా మార్గదర్శకుడిగా తన సేవా కళా ఫలాలను అందరికీ పంచుతున్న బహుముఖ ప్రజ్ఞాశాలి. ఆచార్య డాక్టర్ మద్దెల శివకుమార్ మన తెలంగాణ రాష్ట్రానికే గర్వకారణమని వారిని ప్రతి ఒక్కరూ స్ఫూర్తిగా తీసుకోవాలని అంతర్జాతీయ కళా పోషకులు ప్రఖ్యాత వంశీ సంస్థల అధినేత అనాధ శరణాలయాల



నిర్వాహకుడు డాక్టర్ వంశీ రామరాజు ఉద్ఘాటించారు. ప్రముఖ చలనచిత్ర నటుడు స్వర్గీయ డాక్టర్ అక్కినేని శత జయంతి వారోత్సవాల సందర్భంగా ప్రముఖ అంతర్జాతీయ గాయకుడు సినీ గాయకులు చంద్ర తేజ సారథ్యంలో. వారి స్వీయ సంస్థ అయిన చంద్ర తేజోలయ ప్రఖ్యాత సంస్థ వారి ఆధ్వర్యంలో ఇటీవల హైదరాబాద్ త్యాగరాయ గాన సభలో అత్యంత వైభవంగా నిర్వహించిన స్వర్గీయ డాక్టర్ పద్మభూషణ్ అక్కినేని శత జయంతి ఉత్సవాలలో ఆచార్య డాక్టర్ మద్దెలకు స్వర్గీయ డాక్టర్ అక్కినేని స్ఫూర్తి పురస్కారం 2023 ముఖ్య అతిథులైన డాక్టర్ వంశీ రామరాజు కార్యక్రమం రూపశిల్పి అంతర్జాతీయ గాయకులు శ్రీ చంద్ర తేజ దైవాంశ సంభూతులు శ్రీ దైవజ్ఞ శర్మ చేతుల మీదుగా అందుకున్నారు. గజమాలతోనూ శాలువాలతోను సత్కరించి డాక్టర్ అక్కినేని ప్రత్యేక మెంటోనూ బహకరించారు. అనంతరం సుస్వరాల సుమధురాల గాన కోకిల శ్రీమతి ఆమని అక్క గారి సారథ్యంలో ఒక గొప్ప అక్కినేని సంగీత విభావరిని నిర్వహించి చంద్ర తేజ, ఆమని ఆచార్య డాక్టర్ మద్దెల శివకుమారులు, ఇతర గాయని గాయకులు అక్కినేని చిత్రాల గీతాలను అద్భుతంగా ఆలపించి సబికులను ఉర్రూతలూగించారు. చివరగా ఆచార్య డాక్టర్ మద్దెల శివకుమార్ అక్కినేని సంభాషణలను మిమిక్రీ చేసి అందరినీ అలరించారు. ఈ వైభవపేతమైన కార్యక్రమంలో డాక్టర్ వంశీ రామరాజు శ్రీ దైవజ్ఞ శర్మ, చంద్ర తేజ, ఆమని ఆచార్య డాక్టర్ మద్దెల శివకుమార్‌లతో పాటు. జాతీయ ట్రేడ్ యూనియన్ నాయకులు గొల్లపల్లి దయానందరావు, ఆదర్శ ఫౌండేషన్ అధినేత, నిరంతర సేవా తత్పరులు కుసుమ భోగరాజు, స్వర కళ్యాణి తదితరులు పాల్గొన్నారు.